క్లుప్తంగా

రేపు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

దర్శి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం గురువారం నుంచి ప్రారంభిస్తున్నట్లు ఆయన కార్యాలయ ఇన్‌చార్జ్ సందిరెడ్డి నరేంద్రరెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు రాజంపల్లి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ బైక్ ర్యాలీగా కొత్తరెడ్డిపాలెం, దర్శి పట్టణం మీదుగా ముండ్లమూరు మండలం పులిపాడు, బృందావనం కాలనీల్లో ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ముఖ్యఅతిథిగా హాజరవుతారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు వైఎస్సార్ సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం

త్రిపురాంతకం: వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్‌తో పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి తెలిపారు. సమావేశం త్రిపురాంతకంలోని ఆలయాల వద్ద ఆర్యవైశ్య అన్నదాన సత్రం వద్ద ఉదయం పది గంటలకు జరుగుతుందని తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సోషల్ మీడియా ప్రతినిధులు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

ఖాజీ ఆధ్వర్యంలో ఉచిత నిఖాలు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని మదీనా మసీదు, బిలాల్ మసీదు ఇలాకుల్లో ప్రభుత్వ చీఫ్ ఖాజీ నాయబ్‌రసూల్ ఆధ్వర్యంలో మంగళవారం మూడు ఉచిత వివాహాలు చేశారు. ఈ సందర్భంగా ఖాజీ మాట్లాడుతూ ముస్లిం మత సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్న వారికి రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయం నుంచి పుస్తకాలు అందజేశారు. ప్రభుత్వం అందజేస్తున్న పెళ్లి కానుక కోసం ప్రతి ఒక్క జంట తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలి

తాళ్లూరు (ముండ్లమూరు): విద్యార్థులు భారత రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ కె.ఆంజనేయులు అన్నారు. స్థానిక కాలేజీలో మంగళవారం దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ప్రవేశిక ముఖ్యాంశాలపై ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులు వివరించారు. ప్రతి పౌరుడు హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలన్నారు. డీబీఆర్‌సీ జిల్లా కో ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, ఏరియా కో ఆర్డినేటర్ గోపనబోయిన వెంకటరావు, హెచ్‌ఎం శేషగిరి, లెక్చరర్ వై.గురవయ్య పాల్గొన్నారు.

చురుగ్గా కులగణన



తర్లుపాడులో సర్వే చేస్తున్న వలంటీర్, సచివాలయం సిబ్బంది

తర్లుపాడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన మండలంలో చురుగ్గా కొనసాగుతోంది. వలంటీర్‌లు, సచివాలయం సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నమోదు చేస్తున్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి వారి కులం నమోదు చేస్తున్నారు. కులం పేరు చెప్పేందుకు ఇష్టపడకపోతే నో క్యాస్టు నమోదు చేస్తున్నారు. వివరాల నమోదు అనంతరం ఈకేవైసీ చేస్తున్నారు. మండలంలోని తర్లుపాడు, కేతగుడిపి, కలుజువ్వలపాడు, తాడివారిపల్లి గ్రామాల్లో కులగణనను మంగళవారం ఎంపీడీవో పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల మెరుగైన జీవనానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. వలస వెళ్లిన ప్రజలను గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సచివాలయ భవనాల పరిశీలన

ముండ్లమూరు: మండలంలోని పెద ఉల్లగల్లు సచివాలయం, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్, రైతు భరోసా కేంద్రాలను విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా క్వాలిటీ కంట్రోల్ ఈఈ అశోక్ ఆధ్వర్యంలో రికార్డులు పరిశీలించారు. భవన నిర్మాణాల్లో నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డీఈ యలమంద, ఏఈలు శివప్రసాదరావు, రాంభూపాల్, పంచాయితీరాజ్ ఏఈ వెంకటేశ్వరరావు, కాంట్రాక్టర్లు భిక్షాలురెడ్డి, రామిరెడ్డి ఉన్నారు.

మార్కాపురం సెబ్ సీఐగా శ్రీనివాసరావు

మార్కాపురం: స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐగా శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నెల్లూరు జిల్లా కావలి నుంచి బదిలీపై మార్కాపురం రాగా, ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన సీఐ రాగమయి నెల్లూరు టూ టౌన్ సెబ్ సీఐగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అక్రమమద్యం, నాటుసారా, పేకాటపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు.

ప్రజలతో మమేకం కావాలి

● వైఎస్సార్ సీపీ వై.పాలెం ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్



వైఎస్సార్ సీపీ నాయకులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: నియోజకవర్గంలోని నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు గ్రామీణ ప్రాంత ప్రజలతో మమేకం కావాలని, అప్పుడే పార్టీ బలపడుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక తాటిపర్తి క్యాంపు కార్యాలయంలో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టి అమలు పరుస్తున్న నవరత్నాల పథకాలను ముమ్మరంగా ప్రచారం చేయాలని, అర్హులైన వారికి పథకాలు అందలేదని తెలిసిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ పథకం వారికి అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్నను తిరిగి సీఎంగా చేసుకునేందుకు సంక్షేమ పథకాలు లబ్ధిపొందిన ప్రతి కుంటుంబం వర్గాలు, పార్టీలకు అతీతంగా ముందుకు వస్తున్నారని, అటువంటి వారిని ఇతోధికంగా తామందరం సహాయ పడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రధాన సమస్యలు నీటి ఎద్దడి, అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు, డ్రైనేజి లాంటి సమస్యలను గుర్తించి తన దృష్టికి తీసుకు రావాలని, వాటినే వెంటనే పరిష్కరించే విధంగా తాను చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా పనులు వెంటనే జరిగితే ప్రజలకు మేలు చేసినవారమవుతామని, ఆ పనులు ఆలస్యం అవుతాయనుకుంటే తన సొంత నిధులతో పనులు పూర్తిచేసి ఆ గ్రామ సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ కాలనీలపై గృహసారథులు, కార్యకర్తలు, నాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని తాటిపర్తి చంద్రశేఖర్ సూచించారు. సమావేశంలో ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, సర్పంచ్‌లో ఆర్.అరుణాబాయి, డి.సుబ్బారెడ్డి, కె.వెంకటేశ్వరరెడ్డి, నాయకులు ఎస్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, రోషిరెడ్డి పాల్గొన్నారు.

తేడాలుంటే ఫిర్యాదు చేయాలి



మాట్లాడుతున్న లోకేశ్వరరావు

దర్శి: ఓట్ల మార్పులు చేర్పుల్లో తేడాలుంటే ఫిర్యాదు చేయవచ్చని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం రాజకీయ పార్టీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీ నాటికి దర్శి నియోజకవర్గంలో 2,23,685 ఓట్లు ఉన్నాయని, వీరిలో 1,12 868 ఓట్లు పురుషులవి, 1,10, 807 ఓట్లు స్త్రీలవి, పది మంది ట్రాన్స్ జండర్‌లు ఉన్నారన్నారు. దొనకొండ మండలంలో 37,488 మంది ఓటర్లు ఉండగా 19,014 మంది పురుషులు, 18,474 మంది స్త్రీలు, కురిచేడు మండలంలో 31,887 మంది ఓటర్లు ఉండగా 16,147 మంది పురుషులు, 15,738 మంది స్త్రీలు, ఇద్దరు ట్రాన్స్ జండర్‌లు, దర్శి మండలంలో 72,120 మంది ఓటర్లు ఉండగా 36,242 మంది పురుషులు, 35,873 మంది స్త్రీలు, ఐదుగురు ట్రాన్స్ జండర్‌లు ఉండగా (మండలంలోని దర్శి అర్బన్‌లో 29,327 మంది ఓటర్లుకుగాను 14,482 మంది పురుషులు, 14,845 మంది స్త్రీలు ఉన్నారు. దర్శి రూరల్‌లో 12,793 మంది ఓటర్లు ఉండగా అందులో 21,760 మంది పురుషులు, 21,028 మంది స్త్రీలు, ఐదుగురు ట్రాన్స్‌జండర్‌లు ఉన్నారు). ముండ్లమూరు మండలంలో 44,938 మంది ఓటర్లు ఉండగా 22,700 మంది పురుషులు, 22,235 మంది స్త్రీలు, ముగ్గురు ట్రాన్స్‌జండర్‌లు, తాళ్లూరు మండలంలో 37,252 మంది ఓటర్లు ఉండగా 18,765 మంది పురుషులు, 18,487 మంది స్త్రీలు ఉన్నారు. జాబితాలో ఏమైనా సందేహాలుంటే ఆయా మండలాల తహసీల్దార్‌లకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

పరాక్రమ దివస్‌గా నేతాజీ జయంతి



నేతాజీకి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మార్కాపురం: పూలమాలలు వేస్తున్న హెచ్‌ఎం చంద్రశేఖరరెడ్డి, ఉపాధ్యాయులు



సెల్యూట్ చేస్తున్న మాజీ సైనికులు

మార్కాపురం టౌన్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో భరతమాత ముద్దు బిడ్డ నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ దివస్‌గా హెచ్‌ఎం చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 'మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి.. నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను' అని పిలుపునిచ్చిన నాయకుడు నేతాజీ అన్నారు. ఐపీఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికై తరువాత కాలంలో జపాన్ సహకారంతో భారత యుద్ధ ఖైదీలు, ఔత్సాహికులతో భారత జాతీయ సైనికదళాన్ని ఏర్పాటు చేశారన్నారు. జపాన్ ప్రభుత్వ సహకారంతో సింగపూర్‌లో అజాద్ హింద్‌తో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన గొప్ప సాహసికుడు నేతాజీ అని కొనియాడారు. ముందుగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్యామ్ శుభకర్, కొండయ్య, సక్రూనాయక్, వేణుగోపాల్, వీరారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సునీత పాల్గొన్నారు.

సుభాష్‌చంద్రబోస్‌కు ఘన నివాళి

పెద్దారవీడు: మండలంలోని ఓబులక్కపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా మంగళవారం ఆయన విగ్రహానికి హెచ్‌ఎం పి.ప్రభాకర్‌తో పాటు ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ నేతాజీ చేసిన త్యాగ ఫలితంగా అందరం భారత దేశంలో స్వతంత్రంగా స్వేచ్ఛయుతంగా జీవితాన్ని గడుపుతున్నామని తెలిపారు. దేశం కోసం బ్రిటీష్ వారిని ఎదిరించేందుకు స్వతంత్ర సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని వాళ్లపై తిరుగుబాటు చేశారని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు నారు వెంకటేశ్వర్లు, సీహెచ్ నాగార్జున, వీసీ వెంకటేశ్వర్లు, డి.యలమందారెడ్డి, భారతి, ప్రేమ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కాపురం: యువతకు ఆదర్శం సుభాష్ చంద్రబోస్ అని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ డాక్టర్ అన్నా క్రిష్ణచైతన్య అన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి విద్యార్థి బోస్ జీవిత విశేషాలను తెలుసుకోవాలని ప్రిన్సిపాల్ వెన్న కృష్ణారెడ్డి తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ రంగనాయకులు, ఏఓ ప్రభాకర్, హెచ్‌ఓడీలు అనీల్‌కుమార్, రామ్మోహన్, రాముడు, కిశోర్‌బాబు, అమృతవల్లి తదితరులు పాల్గొన్నారు. కాగా మాజీ సైనికుల సంఘం ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పలువురు సైనికులు పూలమాలలు వేసి సెల్యూట్ చేశారు. రామకృష్ణ, శేషసాయి, మాజీ సైనికులు సుబ్బయ్య, శ్రీనివాసులు, కాశిరెడ్డి, పుల్లయ్య, తిరుమలయ్య, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ఉపయోగించుకోండి



మల్లవరంలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్లు



కలుజువ్వలపాడులో జగనన్న వైద్య శిబిరం



మెడికల్ క్యాంపును తనిఖీ చేస్తున్న డీఐఓ పద్మజ

తర్లుపాడు: జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎంపీడీఓ ఎస్. నరసింహులు అన్నారు. కలుజువ్వలపాడులో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్షను ఆయన ప్రారంభించారు. 104, 108 సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఎంఎల్ హెచ్‌పీలు, ఆశ, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాకర్లలో జగనన్న ఆరోగ్య సురక్ష

అర్ధవీడు (కంభం): జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతున్నాయని ఎంపీపీ వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ అన్నారు. మండలంలోని కాకర్లలో మంగళవారం ఆరోగ్య సురక్ష-2 వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో పాల్గొన్న ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ మస్తాన్‌వలి, జేసీఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సురక్ష మెడికల్ క్యాంపు పరిశీలన

బేస్తవారిపేట: మండలంలోని పెద్ద ఓబినేనిపల్లెలో మంగళవారం జగనన్న సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పద్మజ పరిశీలించారు. ఓపీ, మందులు, వైద్య చికిత్సల విభాగాలను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. డాక్టర్‌లు వికాష్, పృధ్వీరాజ్, వహీదా, నీలిమలు 370 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ పార్వతి, పీహెచ్‌సీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదల కార్పొరేట్ వైద్యమే లక్ష్యం

పొదిలి రూరల్: పేదలకు పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ప్రభుత్వం లక్ష్యమని డాక్టర్ మహమ్మద్ రఫీ అన్నారు. మల్లవరంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష పథంకం -2 వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 309 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు అందించామన్నారు. డాక్టర్లు రేఖ, శరత్‌కుమార్, నరిసింహారావు, ఈవోఆర్డీ కృష్ణ, లేళ్ల శ్రీనివాసరెడ్డి, ఏఎన్‌ంలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని పాతపాడులో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ ఎం. మురళీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. జెడ్పీటీసీ ఏడుకొండలు, సర్పంచ్ డి. జయమ్మ, ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, వెంకటరెడ్డి, చిన్నరామిరెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సానుకూల ర్యాలీ



విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

గిద్దలూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రయత్నించినందుకు పట్టణంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు మంగళవారం సానుకూల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు టి.ఆవులయ్య అంగన్‌వాడీలు వారి సమస్యల పరిష్కారం కోసం 42 రోజుల పాటు నిర్వహించిన సమ్మెకు ప్రభుత్వం స్పందించినందుకు విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీలపై చూపిన శ్రద్ధకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. పోరాటాలకే ఆదర్శం అంగన్‌వాడీలని గుర్తు చేశారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘ కార్యదర్శి రామకృష్ణ, సీఐటీయూ నాయకులు నరసింహులు, వై.సింగరయ్య, అంగన్‌వాడీ కార్యకర్తల నాయకురాలు స్వర్ణ, మున్నా పాల్గొన్నారు.

పంట నమోదుకు ఈకేవైసీ తప్పనిసరి



పంట నమోదును పరిశీలిస్తున్న ఏఓ

పెద్దారవీడు: రబీ సీజన్లో పంట నమోదు చేయించుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని ఏఓ కె.బుజ్జీబాయి తెలిపారు. మండలంలో కంభంపాడు, తంగిరాలపల్లి రైతు భరోసా కేంద్రాల పరిధిలో రైతులు సాగు చేసిన పంట నమోదుపై సూపర్ చెకింగ్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పంట నమోదు చేయించుకున్న రైతులు ఈకేవైసీ వేయాలని, ఇంకా ఏవరైనా పంట నమోదు చేయించుకుని ఈకేవైసీ వేయని వారు ఉంటే వెంటనే మీ పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి వ్యవసాయ సహాయకుల వద్ద ఈకేవైసీ ఫిబ్రవరి 1వ తేదీలోపు వేయాలని సూచించారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో మేలు



ప్రకృతి వ్యవసాయ పంటను పరిశీలిస్తున్న ఏఓ



కొండాయపాలెంలో కంది పంటను పరిశీలిస్తున్న ఏవో

తాళ్లూరు (ముండ్లమూరు): రైతులు తమ పొలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం ద్వారా లాభాలు పొందవచ్చని వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. మండలంలోని తూర్పుగంగవరంలో మంగళవారం క్షేత్ర పర్యటన నిర్వహించారు. వివిధ రకాల జాతులకు చెందిన 26 రకాల పంటలను 20 సెంట్లలో పండిస్తున్న పంటలను ఆయన పరిశీలించారు. ఆశక్తి ఉన్న రైతులు తమ ఇంటి ఆవరణలో నిత్యవసర పంటలు సాగు చేసుకోవచ్చన్నారు. అందుకు సంబంధించిన సలహాలు, సూచనలు ప్రకృతి వ్యవసాయ ఇన్‌చార్జ్ నరసింహులు ఇస్తారని చెప్పారు. ఐసీఆర్‌పీలు అనంతలక్ష్మి, ఉమాదేవి, రైతు గూడా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కంది పంట పరిశీలన

పొదిలి రూరల్: మండలంలోని కొండాయపాలెం, మాదాలవారిపాలెం గ్రామాల్లో సాగు చేస్తున్న కంది పంటను మంగళవారం వ్యవసాయాధికారి ఎస్‌కే జైన్‌లాబ్దీన్ పరిశీలించారు. మారుకా మచ్చ పురుగు ఎక్కువ కాలం గూడులో ఉండటం వలన అదుపుచేయుడం కష్టంగా ఉంటుందన్నారు. దీని నివారణకు పిందె దశలో 5 శాతం వేప గింజల కషాయం పిచికారీ చేయాలన్నారు.

128 రకాల సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న పీవీ కృష్ణారావు

మార్కాపురం రూరల్: వికసిత సంకల్ప యాత్ర మార్కాపురం మండలం పెద్దయాచవరం గ్రామంకు మంగళవారం చేరుకుంది. మార్కాపురం బీజేపీ ఇన్‌చార్జి పీవీ కృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 128 రకాల సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తోందన్నారు. విశ్వకర్మ పథకం కింద 18 రకాల చేతి వృత్తుల వారికి 15వేల కోట్ల రూపాయలతో శిక్షణ ఇచ్చి రూ. 3 లక్షల వరకు రుణ సదుపాయం ఇస్తున్నామన్నారు. సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, ముస్లిం మోర్చ నాయకులు కాశింపీరా పాల్గొన్నారు.

తర్లుపాడు: మండలంలోని తుమ్మలచెరువు, సూరెపల్లి గ్రామాల్లో ఎంపీడీఓ ఎస్. నరసింహులు ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఏఓ వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు గంటా వెంకటరెడ్డి, షాజహాన్, ఏపీఎం పిచ్చయ్య, ఇన్‌చార్జి ఈఓఆర్డీ బాలకృష్ణ, హౌసింగ్ ఏఈ నిర్మల్‌బాబు, సభ్యులు, పాల్గొన్నారు.

కొనకమిట్ల: మండలంలోని నాగంపల్లిలో మంగళవారం వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ తాతిరెడ్డి చినవెంకటరెడ్డి, ఆరోగ్య శ్రీ కార్డులను అందించారు. ఈఓఅండ్‌పీఆర్డీ రావూరి జనార్దన్, డాక్టర్ పృధ్వీరాజ్, అగ్రికల్చర్ ఏఓ, హౌసింగ్ ఏఈ నాయక్, పంచాయతీ కార్యదర్శి ఖాశీం, మాజీ సర్పంచ్ తాతిరెడ్డి పెద్ద వెంకటరెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అఖండ రామ భజన

ఒంగోలు మెట్రో: స్థానిక రాజీవ్ నగర్ బ్రాహ్మణ వయో వృద్ధాశ్రమం లో అయోధ్యలో బాల రాముని ప్రతిష్ట సందర్భంగా మంగళవారం ఉదయం ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు అగస్త్యరాజు శివ.. బాల రాముని విశిష్టతను వివరించారు. కాలభైరవ ఉపాసకులు అఖండ రామ భజన, రామజపం చేస్తూ భక్తిని చాటుకున్నారు.